**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.09.2018.**

# <u>కొట్లాట కేసులో నిందితునకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉంగుటూరు **పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.138/2012 సెక్షన్ 324 ఐపిసి** కేసులో నిందితుడైన ఉంగుటూరు మండలంకు చెందిన కొమ్మా రాజశేఖర్(28)పై ది.20.09.2018న 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు, గన్నవరంలో నేరం రుజువైనందున నిందితునకు రూ.3,000 జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారుడు అయిన ఉంగుటూరు మండలం, జంద్యాల వారి కండ్రికకు చెందిన గౌరిపర్తి సత్యన్నారాయణను పై నిందితుడు ది.26.09.2012వ తేదిన వినాయక నవరాత్రి నిమజ్జనం నిమిత్తం ఉరేగింపు జరుగుతున్న సమయంలో ఫిర్యాది భావగారైన సూరిబాబును పై ముద్దాయి దుర్భాషలు అడినందున, సదరు విషయాన్ని సూరిబాబు ఫిర్యాదికి తెలియపరచగా, ఫిర్యాది ముద్దాయి ఇంటికి వెళ్ళి అతని తండ్రితో మాట్లాడుతుండగా పై నిందితుడు గొడ్డలితో దాడిచేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై గౌరిపర్తి సత్యన్నారాయణ ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్.సి శ్రీ వెంకటేశ్వర రావు గారు కేసు నమోదు చేయగా, ఎస్.ఐ శ్రీ ఎ.డి.ఎల్.జనార్ధన్ గారు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఉంగుటూరు మండలంకు చెందిన కొమ్మా రాజశేఖర్(28)ను ది.05.12.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా ఏడుగురు సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి పద్మ సమీర గారు వాదనల మేరకు, 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు, గన్నవరం జడ్జి శ్రీమతి డి.షర్మిళా గారు, ది.20.09.2018న నిందితునకు రూ.3,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---